కూత వేసుకుంటూ సాగిపోయింది రైలుబండి.

ఆ పల్లెటూరి చిన్న ప్లాటుఫారం మీద మిగిలిపోయిన నలుగురు ప్రయాణీకులూ సామాను చేత్తో పుచ్చుకుని, టిక్కెట్లు గేటు దగ్గర నిల్చున్న స్టేషన్

ఏలికలైన నేమి?

కౌటూరి
రవీంద్ర-త్రివిక్రమ్

మాష్టరు కందించి బైటికి నడిచేరు.

బరువుగా వున్న లెదర్ సూటుకేసు మోయలేక ఒక ప్రక్కకి ఒరిగిపోయింది, 'వీణావని'. ఆ 'అమ్మడు' తామరతూండ్ల చేతులు ఎఱ్ఱగా కంది పోయాయి. పల్చని పెదవుల్ని పంటి కొసలతో నొక్కిపట్టింది. ఆమె నరసనే 'సరస్వతి' రెండు చేతుల్లోను చేతి సంచీలు పట్టుకుని నడుస్తోంది.

ఇద్దరూ మట్టిరోడ్డు దగ్గరికొచ్చేరు. నేలమీద సామానుంచి చేతులు దులుపుకుని దూరంగా వున్న ఊరినుండి స్టేషను దెసగవున్న మట్టిరోడ్డు మీదుగా పరుగులు తీస్తూ వస్తున్న ఎడ్లబండికేసి చూడసాగేరు.

"అది మాదే!" అంది ఆనందంతో తబ్బిబ్బౌతూ, 'సరస్వతి'. 'వీణావని' మారుపలక్కుండా నిర్లిప్తంగా చూస్తు నిలబడింది, బండికేసి. బండి సమీపిస్తున్నకొద్దీ పట్టెడకున్న మువ్వల ధ్వనితో గంటల శబ్దం మిళితమై కొట్టొచ్చినట్లు వినిపిస్తోంది.

బలిసిన ఎద్దుల్ని కొరడాతో అదిలిస్తున్న ఒక దృఢకాయుని శరీరం నిండుగా కనిపిస్తోంది. బండిమీద. మరో నిముషంలో దుమ్ము రేపుతూ వచ్చి ఆగింది వాళ్ళముందు.

ఛెంగున దూకాడు దృఢకాయుడు. ఆప్యాయంగా సరస్వతిని పిలవబోయి, నూతనవ్యక్తికేసి ఆశ్చర్యంగా చూస్తు నిలబడిపోయాడు.

నిర్లక్ష్యంగా చూసిందతనివైపు వీణావని.

సరస్వతి కలగజేసుకుని "మా స్నేహితురా లన్నయ్యా...పేరు వీణావని" అంది.

"నమస్కారం" అన్నాడు చేతులు జోడించి.

ప్రతినమస్కారం చేసి ఆశ్చర్యంగా సరస్వతి కేసి చూసింది. ఆ చూపుల్లో ఏదో భావన కొట్టొచ్చినట్లు కనిపించి, సరస్వతికి అర్థమైంది. "అన్నయ్యా అంతే! చాల' నిరాడంబరంగా ఉంటాడు" అంది.

వీణావని మరేమీ మాట్లాడలేకపోయింది. వాళ్ళ భావాలతో పనిలేనట్లు చిటికెలో సామానంతా బండిలో సర్ది "ఎక్కండి..." అంటూ చక్రంమీదగా ఎక్కి తొట్లో కూర్చుంటూ పగ్గా లంది పుచ్చుకున్నాడు.

దిట్టంగా బలిసిన గిత్తలు పలుకుకే పరుగు పెట్టేట్టున్నాయి ఇద్దరు ఆడపిల్లలూ ఆసీనులయిన తర్వాత గిత్తల్ని అదిలించాడు. ఒక్క కుదుపుతో ముందుకు దూకేయి గిత్తలు.

"పేపర్లు బాగా అన్సరు చేశావా చెల్లాయ్?" అన్నాడు వేణు

"చేశా నన్నయ్యా" అంది సరస్వతి.

"క్లాసు వస్తుందా?"

"అనుకుంటున్నాను మరి!"

వారి సంభాషణని మౌనంగా వింటోంది వీణావని.

"అదేమిటే అలా బొమ్మలాగ కూర్చున్నావ్? ఏం మా ఊరు బాగా లేదా?" అంది హఠాత్తుగా సరస్వతి.

మిత్రురాలి ప్రశ్నకి ఉలిక్కిపడి "అబ్బే...అదేం లేదు. మీరు మాట్లాడుతున్నారు కదా అని ఊరుకున్నాను" అంది వీణావని.

కొంప తగలబెట్టి ఆర్నెల్లు జైలు
కెళ్లారు పొయ్యి అంటించటం రాదూ?!

"వారి విబ్బంది పెట్టకు చెల్లాయ్... బహుశః క్రొత్తదనం అనిపిస్తుందవచ్చు" అన్నాడు వేణు.

సరస్వతి నవ్వింది వింతగా. "నీకు తెలియదన్నాయ్ - ఇది మహా వసపిట్ట! మంచి 'మింగ్లింగ్ నేచర్' ఉంది" అంది మిత్రురాల్ని పొగడుతూ. వీణావని మిత్రురాలిని మెల్లగా గిల్లింది కళ్ళతో బెదిరిస్తు

"మరేం ఫర్వాలేదులే. మా అన్నయ్యా నీకు తగినవాడే" అంది ఆమె అల్లరిగా నవ్వుతూ.

సరస్వతి, వీణావని పట్నంలో కాలేజి చదువు చదువుతున్నారు. శలవుకి 'వీణావని' బలవంతంమీద, వాళ్ళింట్లో కొన్నాళ్ళుండి, తనతోబాటు పల్లెకు వెంటబెట్టుకు వచ్చింది సరస్వతి.

వీణావని వచ్చింది మొదలు సరస్వతికి క్షణం తీరిక లేదు. కాస్సేపు మామిడితోపులో, మరికాస్సేపు తాళ్ళ చెఱువు ఒడ్డున, యింకాస్సేపు చదరంగం ఆట లేకపోతే వైకుంఠపాళి

వీణావని వచ్చిన తర్వాత వేణు ఆమెతో సూటిగా మాట్లాడింది ఎక్కువ లేదుగానీ, పరోక్షంగా ఆమెకు అతిథి మర్యాదలన్నీ సవ్యంగా జరుగుతున్నదీ లేనిదీ ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించేవాడు.

వేణుని మొదట చూసినపుడు నిరక్షర కుక్షి అనుకున్నది వీణావని. కానీ, అతగాడు 'అగ్రికల్చరల్ బియ్యేస్సీ' ప్రథమశ్రేణిలో పాసయ్యాడని విని తెల్లబోయింది.

అతని వేషభాషల్లో అతినిరాడంబరం, నిర్మలత్వం స్పష్టంగా కానవచ్చేవి- అతనితో మనసు విప్పి మాట్లాడాలంటే ఏవో బెరుకుగా ఉండేది, మొదట్లో.

"ఈరోజు మా తూర్పు పొలానికి వెళదాం" అంది సరస్వతి. తూర్పు పొలమో, పడమర పొలమో—మొత్తానికి పొలం పచ్చదనంలో, చల్లని పైరుగాలి పీలుస్తూ ఆ ఆనందా న్ననుభవించాలన్న ఆసక్తి కలిగింది వీణావనికి.

"సరే" అంది అంగీకారంగా.

వేణుతో ఆరోజు తాము పొలం రానున్నట్లు చెప్పింది సరస్వతి.

"విరాక్షేపణీయంగా రావొచ్చు- ఎలమందగాడి కిచ్చి బండి పంపిస్తా, అందులో రండి" అన్నాడు.

"ఊహూ(...అలా కాదు. నీతోనే వస్తాం" అంది సరస్వతి.

"ఊఁ(... తప్పుతుందా! ఎక్కండి త్వరగా.. అవతల ఆకుమళ్ళ పనులు చూడాలి" అంటూ తొందర జేసాడు.

* * *

వానకు నిండిన వాగులా పరుగులు పెడుతున్న గిత్తలు పగ్గాలు బిగదీసుకోవటంతో ఠక్కున ఆగిపోయాయి. బండి ఆగిన కుదుపుకి ఒకరికొకరు గుద్దుకొన్నారు.

పగ్గాలు గట్టిగా బిగలాగి రోడ్డుమీదకి తదేకంగా చూస్తూన్న వేణు ధోరణి వింతగా తోచి మిత్రురాళ్ళిద్దరూ లేచి నిల్చొని, ఏమిటా అని చూసారు. వాళ్ళ గుండెలు ఝల్లుమన్నాయి. రోడ్డుకి నట్టనడుమ రెండు భయంకర సర్పాలు తీవ్రంగా పోట్లాడుకుంటున్నాయి! ఒకదానికొకటి పెనవేసుకుంటున్నాయి, బుసలు కొడుతూ కాట్లు వేసుకుంటున్నాయి!

వాటికి పరిసరాల స్పృహ ఉన్నట్లే లేదు! లేకపోతే బండి వస్తున్న అలికిడికి పారిపోయి ఉండేవి. వేణు రెండు చేతులూ జోడించి, అర్ధనిమీలిత నేత్రాలతో ఏదో ప్రార్థించాడు.

వీణావని అతనికేసి వింతగా చూసింది "ఈ మనిషి రాతియుగంలో పుట్టవలసినవాడు! లేకపోతే పాములకి నమస్కరిస్తాదేమిటీ?" అనుకుంది.

అదేమి చిత్రమో, రెండు నిముషాల తర్వాత ఆ రెండు పాములూ రోడ్డుకటూ, యిటూ గుబురుగా ఉన్న గడ్డిలో దూరి మాయమైనాయి! గిత్తలు పగ్గాలు వదులు కావటంతోటే ముందుకు ఉరికాయి.

వీణావని, సరస్వతి—యింకా యిందాకటి షాక్‌నుండే పూర్తిగా కోలుకోలేదు. వాళ్ళ శరీరాల్లో యింకా కంపరం అలాగే నిలిచి ఉంది.

పొలంమీద కెళ్ళి చల్లగాలి పీల్చుకోవాలని వద్ద ఉత్సాహం అంతా ఎండ వేడికి కరిగే నీహారంలా అయిపోయింది

బండిని సరాసరి తూర్పు పొలంమధ్యకి తీసుకెళ్ళాడు అక్కడ బండి వెళ్ళటానికి అనువుగా జాగా వదిలివేయబడి ఉంది.

వేణు బండిమీదనుండి దుమికి "మెల్లగా దిగండి" అంటూ హెచ్చరించాడు. మెల్లగానే దిగారు వాళ్ళు!

కాన్సేపు భయానికి స్వస్తిచెప్పి నలుమూలలూ పరికించారు. ఎటు చూసినా పచ్చదనం! పాదాల్లో ముళ్ళు గుచ్చుకోకుండా ఉండటానికి వెంటతెచ్చుకున్న చెప్పులు తొడుక్కొని బయల్దేరారు. విహారం!

*　　　*　　　*

వీణావని వచ్చి అప్పుడే అయిదు రోజులు దాటింది. ఆపిల్ల అతిసుకుమారంగా బస్తీలో పెరిగింది. పల్లెటూరి వాతావరణం అంతా చూస్తుంటే - ఏదో క్రొత్తలోకంలో కడుగుబెట్టినట్లు. ఆ గోధూళీ ఆ మట్టినుండి వెలువడే వింత సువాసనలు నాసికను స్పృశిస్తుంటే కలిగే తన్మయం. ఆ పల్లెజనుల గ్రామ్యభాషలో ఒత్తిగిలిన ఆత్మీయభరితమైన, స్వచ్ఛపూరితమైన భాష! ఆ భాషలో యాస, ఆ యాసలో ఒక అందం.

ఇవన్నీ 'వీణావని' మనస్సుని బాగా లోబరచుకున్నాయి. అన్నింటినీ మించిపోతూ 'వేణు' కన్పించేవాడు ఉన్నతమయిన అతని విగ్రహానికి సరిపోయిన నిగ్రహం. పండయిన గుణసంపద. రోజులు గడిచినకొద్దీ అనుభవమౌతూ అతనంటే ఏ పురుషునిమీదా అంతవరకు కలగని విశిష్టభావమేదో ఏర్పడుతున్నట్లు ఆమెకే అర్థమైంది.

తనలోని మార్పు తరచి చూసుకున్నపుడు "నేను అదివరకటి వీణావనినేనా?" అని ప్రశ్నించుకుంటే "కాదు" ని ఎవరో అంతరంగంలోంచి జవాబిచ్చినట్లుండేది

బయల్దేరేముందు వారంరోజులకంటే మించి ఉండకూడదనుకున్న ఆమె నిర్ణయం సడలిపోయింది. ఆ పల్లె వాతావరణం అంతగా ఆమెను హత్తుకున్నది. వేణుతో పరిచయం పెరిగి చనువుగా మారింది.

సరస్వతి కూడ వీణావని రాకతో కులాసాగా కాలం గడపటానికి అలవాటు పడ్డది. లేకపోతే శలవులకి వచ్చినపుడల్లా ఎంత లేదన్నా ఆడపిల్ల కాబట్టి పాలుతీయటం, పిడకలు చేయటం, వంట వండటం-తప్పేవి కావు! ఈ పనుల నుండీ ఆమెకు తాత్కాలిక విరామం లభించినట్లే. తల్లి వర్ధనమ్మ కూడా కూతురు నేమీ పనిచెయ్యనివ్వక అతిథిని సంతోషపెట్టటానికే వదిలివేసేది. పైగా, ఆమెకు మొదటి చూపులోనే వీణావని మీద సదభిప్రాయం ఏర్పడిపోయింది. ఆ మాట. నడవడి. ఆ రూపు-అన్నీ ముగ్ధంగా అగుపించాయావిడకి. "ఇలాంటి చదువుల సరస్వతి. బంగారుబొమ్మవంటి పిల్ల నాకు కోడలుగా రాకూడదూ?" అనుకున్నది కూడా!

ఈ భావమే ఆమెని కూతురుద్వారా వీణావని కుటుంబం గురించీ సవివరంగా తెలుసుకొనేలా చేసింది. తెలుసుకున్న తర్వాత సంతృప్తిపడ్డది కానీ, తన మనస్సులోని మాట కూతురిచెవిన వేసే వరకు ఆరాటం ఉపశమించలేదు.

సరస్వతి, తల్లి కోరిక విని నిర్ఘాంత పోయింది! ఆమె రెండు నిముషాలదాకా మౌనంగా ఉండిపోయింది. "పెద్దవాళ్ళ బుద్ధిలాలోచించినంతపదునుగాపిల్లలబుద్ధి లెలా ఆలోచిస్తాయి? వీణావనిని వదినగా పొందటంకంటే వేరే భాగ్యం ఏముం టుంది! అయినా, అన్నయ్యదంతా అదో తరహా వాడి మనస్సులో ఏముందో ఎవ రికీ తెలియదు. తనంటే అవ్యాజాను రాగం ఉన్నది. అడిగిచూస్తాను ఇద్దరూ ఆత్మీయులేగద?" అనుకొన్నది.

"ఏమే. నా కోరిక సబబుగా లేదం టావా?" అంది వర్ధనమ్మ కూతురు మౌనానికి కారణం తెలుసుకోలేక.

"సబబుగా లేకపోవట మేమిటమ్మా- బ్రహ్మాండంగా ఉంటేనూ! నా కింత వరకూ యీ ఆలోచన ఎందుకు తట్టలేదా అని విచారిస్తున్నాను" అని నవ్వేసి, "నువ్వేం దిగులుపడకు. వివాహాలు ముందుగా స్వర్గంలో జరుగుతాయట! గీత ఉంటే తప్పదు. సూత్రధారిని నే నవుతాను...సరేనా?" అన్నది.

వర్ధనమ్మ మొహంనిండా సంతోషం అలముకొంది. తేటగా నవ్వింది.

* * *

"మీరింత చదువు చదువుకున్నారు కదా? పాలేళ్ళమాదిరి వ్యవసాయం చెయ్యడమేమిటి? మీరు హాలికులైనా రందామన్నా యీ గ్రామానికెల్లా పెద్ద భూస్వాములు మీరేనయ్యె! పెత్తనం చేయిస్తేచాలు. పనులన్నీ జరిగిపోయే భాగ్యానికి పొలంలోకి దిగి నడుం బిగిం చాలా?"

వేణు ఆమె మాటకి మందహాసం చేసాడు.

"మీ ఉద్దేశ్యం చదువుకున్నవాళ్ళంతా ఉద్యోగాలే చేపట్టితీరాలనేగా?"

"అవసరం లేనప్పుడు అంతలేసి ధనవ్యయం చేసి పెద్ద డిగ్రీలు మాత్రం ఎందుకు సంపాయించుకోవటం? ఆ డిగ్రీ లతో నాలిగ్గీసుకోవటానికా?" అంది వ్యంగ్యంగా.

"ఈ రోజుల్లో డిగ్రీలు అంతకంటే అధిక ప్రయోజనాలివ్వలేక పోతున్నాయి లెండి! గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యు యేట్లు, డాక్టర్లు, ఇంజినీర్లు వీళ్ళంతా ఉద్యోగాలు దొరక్క దిక్కులు చూస్తు న్నారు. కొందరు ఆత్మాభిమానాన్ని చంపుకుని కాఫీహోటళ్ళల్లో, టాక్సీ కార్పొరేషన్లలో తక్కువ జీవితాలకి అలవాటుపడుతున్నారు. ఉద్యోగాల్లో ఉన్నవాళ్ళకి - దినదినగండం నూరేళ్ళా యుష్షులా ఉన్నాయ్ రోజులు

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలు ఇంత మంది నిరుద్యోగులకి దారి చూపించే తెరువులేక వెర్రిమొహాలు వేస్తున్నాయ్. వీళ్ళంతా ఉద్యోగాలకి ఎగబడటం మాని వెయ్యందే సమస్య తీరదు!"

వీణావని విరగబడి నవ్వింది.

"భేషుగ్గా ఉంది! చదువుకున్న



వాళ్ళంతా నోరుమూసు కూర్చోవాలి. ఉద్యోగాలు కావాలని అడక్కూడదు. అసి ఎగబడటం! అలా ఎగబడకపోతే నిరుద్యోగసమస్య తీరిపోతుంది. వండర్ ఫుల్‌గా ఉంది. ప్రకటన ఒకటి యిద్దామా ?" – యింకా నవ్వుతూనేఉంది వీణావని. అతనుకూడ నవ్వేడు

వీళ్ళనవ్వుల్ని దూరంనుండీ విన్న సరస్వతి చేతుల్లో నాలుగు దోసపళ్ళు పుచ్చుకుని సమీపానికివస్తు. నీడలో వాళ్ళిద్దరికీ మధ్యలో కూర్చుంటూ "అంత నవ్వించేవిషయం నాక్కూడాచెప్పండర్రా. నేనూ భాగం పంచుకుంటాను" అంది కమ్మని వాసనలేస్తున్న పళ్ళను చెరొకటీ అందిస్తూ.

వీణావని ఉపశమించని నవ్వుమధ్య విషయాన్నంతా సరస్వతికిచెప్పి "మీ అన్నయ్యని అడగవే. నిరుద్యోగులంతా ఉద్యోగంకోసం ఎగపడటం మానేసి ఏం చెయ్యాలో" అంది.

"ఏంచెయ్యటమేమిటి ? వ్యవసాయం చెయ్యాలంటాడు! అంతేనా అన్నయ్యా?" అంది తానూ మిత్రురాలితరపు అవుతూ.

"అవును! మనదేశం సంగతి అటుంచి మన ఆంధ్రప్రదేశ్‌లో వేల కొలదీ ఎకరాలు బీడుబాకి ఉన్నాయి. ఆధునిక వ్యవసాయ సామాగ్రికి నేడు కరువులేదు. సుళువుగా ఎన్నో క్లిష్టతర వ్యావసాయకపు పనులు యీ యంత్రాల సాయంగా సాధించవచ్చు. దేశానికి రాబడి పెరగాలంటే పరిశ్రమలు పట్టుగొమ్మ లెలాగో స్వయంశక్తిమీద నిల

బడాలంటే వ్యవసాయం వెన్నెముక। వ్యావసాయకంగా అభివృద్ధి సాధించిన ఎన్నోదేశాలు నేడు యీ సత్యాన్ని అనుభవ పూర్వకంగా గ్రహించాయి. ఆ దేశాల్లో కర్షకునికి ఉన్నతగౌరవం లభిస్తోంది.

రష్యా వైజ్ఞానికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిగాంచినా, దురదృష్టం కొద్దీ ఆహార ఉత్పత్తిలో వెనుకబడి, అభిప్రాయాలు సరిపడని అమెరికానుండే ఆహారం తప్పనిసరిగా దిగుమతి చేసుకుంటోంది। ఇంత భూభాగం ఉంది, ఉపఖండమని పేరొందిన భారతదేశం ప్రతి సంవత్సరం తన యాచకహస్తాన్ని అమెరికాముందు జాపటం మనకుతెలుసు!

ఇదంతాఎందుకని? వ్యవసాయరంగం ఎలా పటిష్టంచేయాలో కట్టుదిట్టమయిన ప్రణాళికద్వారా ఆచరణలో చూపలేక పోవటంవల్ల।

ఉద్యోగాలకిఉళ్ళమ్మటతిరిగే నిరుద్యోగుల్నంతా చేరదీసి, సాకల్యంగా పరిస్థితులు వివరించి, వాళ్ళల్లో చైతన్యాన్ని కలిగిస్తే వారి చేవ నిముషాల్లో బయటపడుతుంది. భారతదేశానికి పట్టుగొమ్మలని పేరొందిన పల్లెటూళ్ళు సంపద కాలవాలమై కలకల లాడతాయి.

ఈ నిరుద్యోగుల్ని కర్షకులుగ చూడ గలిగిననాడు దేశానికి ఆహారసమస్యతో బాటు నిరుద్యోగసమస్య పరిష్కరింప బడుతుంది''... అన్నాడు ఏకధాటిన.

అతని వాగ్ధాటికి తెల్లబోయిన అతివ లిద్దరూ కోలుకున్నారు. పీణావని కా నిముషంలో తానొక గొప్ప వైజ్ఞానితో మాట్లాడుతున్న అనుభవం కలిగింది. ఆమె హృదయం ఆనంద పరవశమైంది. విద్యావంతురాలు కొబట్టి అతను చెప్పిన వాటిల్లో లవలేశంకూడా సత్యదూరమయిన విషయంలేదని అర్థం చేసుకున్నది. సరస్వతి కూడ అన్నగారి మేథకి మనసులోనే ఆనందించింది.

"మీరింత సూక్ష్మంగా వ్యవసాయం గురించి ఆలోచించగల రనుకోలేదు। ఎంత ఘనంగాచెప్పేరు।। మీరు చెప్పిన దాన్నిబట్టి నిరుద్యోగులు హాలికులైతే మాత్రం ఏమిటి? రిక్షా వాడవటం కన్నా, కప్పులుకడగటంకన్నా, చాలీ చాలని జీతాలతో ఉదర పోషణ కోసం తాపత్రయపడేకన్నా – లక్షరెట్లు నయం। కానీ, మనవాళ్ళలో ఎంతమంది యీ ఆలోచనని హర్షించగలుగుతారు? ఎందరు ఆచరించ గలుగుతారు? ఎవరికీ పల్లెటూళ్ళమీద ప్రేమలేదే। వ్యవసాయం నానాటికి తీసికట్టూ నాగంభొట్లూ అన్నట్లుంది. రైతులకు సరయిన ప్రోత్సాహం లేదు. 'అన్నీఉంది అల్లుడినోట్లో శని' అన్నట్లు అతివృష్టి, అనావృష్టి। ఇంకెలా రైతుల కడగండ్లు గట్టెక్కేది?"

"సంకల్పం ఉంటే సాఫల్యం సిద్ధిస్తుంది. మనిషి చంద్రలోకయానం చేసే



యీ రోజుల్లో అసాధ్యమనే మాటకి విలువలేదు "

"ఇఁక చాలించండర్రా మీ చర్చ. నాకు ఆకలి వేస్తోంది. ముందీ దోసపళ్ళ పని పట్టండి. ఆలోగా అమ్మ క్యారియర్ పంపిస్తుందేమో చూద్దాం. ఈ ఎలమంద గాడింకా వచ్చి ఏడవలేదు" అంది సరస్వతి సగం స్వగతం మిగతా వాళ్ళ నుద్దేశ్యించీని.

ముగ్గురూ తిండిమీద పడ్డారు.

* * *

"ఏమంటావన్నయ్యా?"

"నీ కేమన్నా పిచ్చా. వెఱ్ఱా చెల్లాయ్! ఆ అమ్మాయి ఏదో నీతోబాటు మన ఊరు చూడటానికివస్తే ఒదిన వరస కట్టావేమిటి?" అన్నాడు వేణు చిరుకోపం చూపెడుతూ.

"అవన్నీ అడగబో కన్నయ్యా! ఇంతకీ నీ విషయం తేల్చు. అమ్మాయి నచ్చినట్లేనా?"

"అబ్బ. ఏమిటి చెల్లాయ్. నన్ను పొలం వెళ్ళనీయ్. అవతల బోలెడు పనులు..." విసుక్కున్నాడు.

"అవన్నీ తర్వాత! ముందు నామాటకి జవాబు చెప్పి మరీ కదులు" అంటూ అడ్డుకుంది. గిత్తలు జోరీగల్ని తోకతో అదిలిస్తు తలలు తిప్పి అన్నాచెల్లెళ్ళ వివాదాన్ని వీక్షిస్తున్నాయ్.

"చూడు చెల్లీ! నీ స్నేహితురాలు బంగారు బొమ్మ. ఆవిడలో వంక

చూపటం ఆడవాళ్ళకే అసాధ్యం. ఇక మగవాళ్ళదాకా దేనికి? ఆమెకి చక్కని మొగు దొస్తాడు. ఈ పల్లెటూరు పైతు దేనికి? నామాట విని దీన్నింతటితో పోనియ్. మానససరోవరంలో బ్రతికే హంస, కొల్లేటి చెరువులో బాతుల నడుమ బ్రతగ్గలదా? ఆమె ఏ ఇంజినీరునో, ఐ.ఏ.ఎస్. నో, డాక్టర్నో, వకీల్నో..."

"వాళ్ళ నెవర్నీ వరించదు. ఒక సామాన్య కర్షకునికే అర్థాంగి అవుతుంది!"

అతని వాగ్ధోరణికి ఆనకట్ట పడింది.

ఆశ్చర్యంగా "మీరు..." అంటూ ఆగిపోయాడు వేణు.

"అలా తెల్లబోతా రేమిటండీ? నేనింతవరకూ మీ సంభాషణని యీ పశువుల పాకలోంచి వింటున్నాను! మీరు వివరించిన తర్వాత కర్షకుడు ఎంత గొప్పవాడో తెలుసుకున్నాను. నా యావచ్ఛక్తినీ వినియోగించి మీ ప్రయత్నాలకి తోడ్పడతాను. మీ ఊహల్ని యథార్థం చేయండి. నిరుద్యోగులయిన యువకుల్ని 'యంగ్ ఫార్మర్స్ క్లబ్' పేరిట ఆహ్వానిద్దాం. నిన్నరాత్రంతా నాకిదే ఆలోచన! మీకు బాసటగా ఎల్లప్పుడూ నిలచే అదృష్టం నాకు ప్రసాదించలేరా?" అన్నది వీణావని ముందుకొచ్చి.

గిత్తలు తలలాడించాయి - పట్టెడలో చిరుమువ్వలు గలగల మ్రోగాయి. ఆమె మీదనుండి తన తదేక దృష్టుల్ని మరలించుకుని "ఇదంతా ఏమిటో అయోమయంగా ఉంది. మిమ్మల్ని పరదా మాటున ఉంచి నాటకం ఆడిందన్నమాట చెల్లాయ్! ఏదీ... అరే... అంతలోనే ఎక్కడికి తుఱ్ఱుమంది?' అంటూ అటూ యిటూ చూశాడు

"నేను వస్తుండగానే వెళ్ళిపోయింది లెండి తెలివయిన పిల్ల! మీ పనికి అవరోధం కలిగించినందుకు మన్నించండి. ఒక్క విషయం. మీరు మనస్ఫూర్తిగా నన్నాదరించగలిగితేనే "ఊఁ" అనండి. బలవంతంలేదు. నేనుమాత్రం వ్యవసాయరంగానికే నా జీవితాన్ని అంకితమివ్వదలిచాను..." అంది దృఢంగా.

వేణు నేత్రాలు సంతృప్తిగా మెరిసాయి.

"లేదు వీణావనీ! మీలాంటి యువతి సాహచర్యమే నాకు మార్గాన్ని సుకరం చేస్తుంది. మీ హృదయం గుర్తించక తక్కువ అంచనా వేసుకున్నందుకు మన్నించండి. వస్తాను..." అంటూ ఉత్సాహంగా బండి ఎక్కి "ఎహేయ్... పదండి..." అన్నాడు. ఆ ఉత్సాహాన్ని అందిపుచ్చుకున్నట్లు ఆషమేఘాలమీద పరుగులుపెట్టాయి గిత్తలు.

ధూళి మేఘంలో కరిగిపోతున్న బండికేసి తన్మయంగా, కనుమరుగయ్యే వరకూ చూస్తూ నిలుచుంది వీణావని.

మారనిదూరం! తీరనిమమత!

"సుజాత"

"ఏరా రంగా అలా ఉన్నావేం?" ముని పంటితో బీడీని నొక్కిపట్టి అగ్గిపుల్ల గీస్తూ అడిగాడు నూటపది.

ఆ ప్రపంచం వేరు. అక్కడ మనుషులు స్థిరపడుతున్నకొద్దీ పేర్లకు బదులు అంకెల సంకేతాలే వాడబడతాయ్. ఆ ప్రపంచంలో అతను అందరికీ నూటపదిగానే పరిచితుడు.

నూటపది పలకరింపుకి బదులు చెప్పకుండా ఆకాశంలోకి చూస్తూ కూర్చుండిపోయాడు రంగడు. ఒంటరి మేఘ శకలాన్ని అట్టేసేపు చూడలేనట్లు – ఓ నిట్టూర్పు విడిచి దృష్టి మరల్చుకున్నాడు.

"నీ దిగులెందుకో నేను తెలుసుకోగలనులే."

ఈసారికూడా రంగడు మౌనంగానే ఉండిపోయాడు. ఆతని ముఖం విచారంగా ఉంది. చేతి కందుతున్న గడ్డి పోచలను త్రుంచి పోస్తున్నాడు ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చుని.

"ఉదయంనుంచీ నిన్నో కంట కనిపెడుతూనే వున్నాను. మొక్కలకి గొప్పులు తవ్వేటప్పుడూ, నీరు పెడుతున్నప్పుడూ పరధ్యానంగానే ఉన్నావు. పోలీసు చూడలేదు కనుక సరిపోయింది. లేకపోతే రెండు లాటీపోట్లుతగిలేవి. అదృష్టవంతుడివిలే...."

ఇంకా రంగ డేమీ అనకపోయేసరికి_ ఒక్కసారి నిశితంగా అతని ముఖంలోకి చూసేడు నూటపది. మరుక్షణం అతని మనసు రంగడిపై జాలితో నిండిపోయింది. గొంతునిండా అనునయాన్ని నింపుకుంటూ..."మనం బ్రతుకుతున్నది మామూలు ప్రపంచంలో కాదని మరచిపోకురా. ప్రపంచంలోని మరో ప్రపంచంలో బ్రతుకుతున్నాం మనం. ఇది చిత్రమైన ప్రపంచం. మనలాటివారి కోసం మనుషులు నిర్మించిన మరో ప్రపంచం. మరచిపోకు తమ్ముడూ!" అన్నాడు.

సానుభూతి, అనునయం, వైరాగ్యం, విషాదం_అన్నీ ముప్పిరిగొన్న నూట

పది మాటలకు చలించినట్లు తలఎత్తి చూసేడు రంగడు.

"ఎందుకురా అలా చూస్తావ్? తమ్ముడూ అని పిలిచాననా? నీ మనసు బాగులేక కానీ-తమ్ముడూ అంటే తప్పేమిటి? ఆ హక్కు నీ వొక్కడిదే కాదు. చిన్నవాడిని తమ్ముడనడంలో తప్పేమీ లేదు. ఆ మాటకువస్తే-యిక్కడున్నవాళ్ళందరూ నా తమ్ముళ్ళే కదరా?"

భరించలేనట్లు కళ్ళు మూసుకున్నాడు రంగడు. నూటపది మాటలు అతని మెదడుకి సూటిగా తగిలి-హృదయం అర్ద్రమౌతూ... జ్ఞాపకాల పొరలు విచ్చుకోసాగాయ్.

*   *   *

రంగడు జైలులోకి వచ్చిన కొద్ది నెలలకే...ఎవరో కొత్తవాడు వస్తున్నాడని అతన్నికూడా వెంటబెట్టుకు వెళ్ళారు తోటి ఖైదీలు. కొత్తవాళ్ళకి అటువంటి స్వాగతాలు చెప్తారు పాత ఖైదీలు.

"ఏ ఘనకార్యం చేసివచ్చావీ కటకటాల స్వర్గంలోకి?"

"నేరం చేయడానికుండే తెలివితేటలు తప్పించుకుందుకు లేకపోయాయా?"

"మే మిక్కడ స్వర్గసుఖాలనుభవించేస్తున్నామని-నువ్వు తయారయ్యేవా?"

కొత్తగా అడుగిడబోతున్నవాడు చిన్నవాడు. ముఖంచూస్తే తప్పుచేయగల సత్తావున్నట్లే కనిపించడు. లేతముఖం. జాలిపడుతూ చూస్తున్నాడు రంగడు.

నూటపది సానుభూతితో చూస్తున్నాడు కొత్తపక్షివంక.

వక్రమైనపలుకరింపులకీ, విచిత్రమైన స్వాగతసత్కారాలకీ తట్టుకోలేక దీనంగా నిలబడి పోయాడు కొత్తఖైదీ. ఈ క్షణమో మరుక్షణమో కన్నీరు కురిపించేసేటట్లున్నాయతని అమాయకపు కన్నులు.

మౌనంగా నిలుచున్న రంగడివంక-కాపాడమన్నట్లు ఆశగా చూశాడతను.

జాలిగా చూసేడు రంగడు.

ఖైదీల పరిహాసాలు సాగుతూనే ఉన్నాయ్.

"త...మ్ము...డూ..." అంటూ ముందడుగు వేశాడు రంగడు.

ఏ ఆత్మబంధం ప్రేరేపించిందో — "అ...న్నా..." అంటూ రంగడి గుండెలమీదకు వాలిపోయాడు చిన్నవాడు.

నూటపది మినహా మిగిలిన ఖైదీలందరూ తెల్లబోయారు.

నూటపది-వారిద్దర్నీ ఒక్కసారి చూసి-చిరునవ్వు నవ్వాడు ఏదో అర్థమైనట్లు.

రంగడూ-అతనూ అన్నదమ్ములే అనుకుని విచిత్రంగా చూస్తున్నారు ఖైదీలు.

అంతకంటె విచిత్రం ...ఎక్కడా కాళీలేక రంగడి సింగిల్ సెల్ లో వేశారు కొత్తఖైదీని.



"నాకు తమ్ముడు లేడింతవరకూ. ఉన్నా నాకు తెలియదు. ఇకనుంచి నువ్వు నాతమ్ముడివి...." చేరదీశాడు రంగడు.

"అమ్మ చెప్పేది నాకన్నయ్య ఉండేవాడని. నే నెప్పుడూ చూడలేదు...." అతను రంగడి తమ్ముడిగా చేరిపోయాడు సెల్‌లో.

అక్కడున్న ఖైదీలందరిలోకీ చిన్నవాడతనే. కనుక కొద్ది కాలంలోనే అతన్నందరూ తమ్ముడనేవారు - గళ్ళ చొక్కామీద నంబరు స్ఫుటంగా కనిపిస్తున్నా.

అనుబంధం అంతకంతకూ పెరిగిపోసాగింది.

అన్నదమ్ములిద్దరిదీ ఒకటే జీవితం. రంగడికి తమ్ముడు; అతని కన్నయ్య - అలా స్థిరపడిపోయారు.

ఎంతమంచి తమ్ముడు! వెన్నలాటి

మనసు. వెన్నెలవంటి మనిషి. కల్లా కపటం తెలియనివాడు కనుకనే కట కటాలలోకి వచ్చాడు. వందమంది అప రాధులను విడిచిపెట్టనైనా విడచి పెడు తుందికాని – ఒక్క నిరపరాధినీ శిక్షిం చదు న్యాయస్థానం–అన్నది శుద్ధ అబద్ధం. లేకపోతే తనకీ తమ్ముడికీ శిక్షేమిటి ?

బ్రతుకు తెరవుకోసం చిన్న చిన్న దొంగతనాలు చేసేవాడతను. అదీ – చేసు కుందు కెక్కడా పనిదొరక్కపోతేనే. ఓరోజు దొంగతనానికి వెడితే – హత్యా నేరం రుద్ది – జైల్లోవేశారు. తను దొంగ అని నిజంగా కోర్టుకి తెలియదు. తను హంతకుడుకాదు. చేయని నేరానికి శిక్ష ! తనసంగతి సరే. తమ్ముడు ? పాలు కారుతున్న ముఖం – అమాయకపు కళ్లూ చూస్తేనే తెలుస్తుంది – నల్లనివన్నీ నీళ్లూ తెల్లనివన్నీ పాలూ అనికూడా పూర్తిగా తెలియని అమాయకుడని. అంత మెత్తని వాడిని దొంగనోట్లకేసులో యిరికించి శిక్షవేశాడు జడ్జి ! ఎలా విధించగలిగారో తమ్ముడికి శిక్ష ? జడ్జి.... యింకెవరు... వెంకటేశనే అయ్యుంటాడు. అతనైతే చెప్పేదేముంది ? అప్పుడే రెండు హత్యలు చేసినట్లుంటుంది ముఖం. మంచీ చెడూ అవసరంలేనట్లు – నిజానిజాలతో ప్రమేయం లేనట్లు చింత నిప్పుల్లాంటి కళ్ళు. వాటికితోడు మెలితిరిగిన మీసాలు. ఎంతలేసి శిక్షలు వేద్దామా అని కాచుకు కూర్చున్నట్లుంటాడు. అతన్ని చూస్తే న్యాయానికి దడ, ధర్మానికి భయం. జాలిలేనిగుండె. అయినా జడ్జిదేంతప్పు?

అంతా ప్లీడర్ల తికమక. జరిగిన దాని స్వరూపం మార్చేసి మరీ కాగితాలు పుట్టి స్తారు. ఒక నిజాన్ని కప్పిపుచ్చేందుకు వంద అబద్ధాలు. వాటిని నిజంలా నిరూ పించేందుకు వెయ్యి తప్పుడు రుజువులు. వీటన్నిటిమధ్యా నిజం కాస్తా నలిగి నాశన మౌతుంది. అయినా న్యాయస్థానానికి చెవులు తప్ప కళ్ళు ఉండవు. హృద యమూ ఉండదు. ఏ పక్షం ప్లీడరు తెలి వైన వాడైతే ఆ తరపున వస్తుంది తీర్పు.

తమ్ముడు ఎవరో యిచ్చిన దొంగ నోటు మార్చబోయాడట. కావచ్చు. మంచి మనిషికి వంచన తెలియదు. అది దొంగనోటేమో అన్న అనుమానం తమ్ముడివంటి మంచివాడికి రాదు. ఎవడో అమాయకుణ్ని చేసి తమ్ముడి కంటగట్టి వుంటాడు. నూటికీ కోటికీ ఒకడుంటా డేమో తమ్ము డంతటి మంచివాడు. తన కోసమే జరిగిందేమో అలా ? తనకు తమ్ముడు దొరికాడు.

పధ్నాలుగోయేట – అల్లరి చిల్లరగా తిరుగుతూ యింట్లో పోట్లాడివచ్చేశాడు తను. ఉడుకురక్తంలో యుక్తాయుక్తాలు తెలియలేదు. కూలివాడిగా, రిక్షావాడిగా– చివరకు దొంగగా అవతారాలుమార్చాల్సి వచ్చింది బ్రతకడానికి. జైలులోకి వచ్చాడు హత్యానేరంపై. తన జీవితం తనకే రోత అనిపించసాగింది. ఎందుకీ బ్రతుకు ? ఎవరికోసం ?

ధ్యేయంలేని జీవితం; మమతా మమ కారాల మాధుర్యానికి నోచుకోని బ్రతుకు–విరక్తితో చావాలనిపించే ఆ రోజుల లోనే...తమ్ముడు దొరికాడు వరంలా. అతని నోట విన్న మాటలబట్టి ఇంకా తన తల్లి సజీవంగానేఉందనీ – అతను తన తమ్ముడే అనీ ఆశ కలిగింది.

జీవితంపై ఆశ! తమ్ముడి సాహచర్యంలో రోజులు తేలిగ్గా త్వరగా గడిచి పోయాయి. ఎన్నో రాత్రులు...చీకటి నిండిన సెల్‌లో భవిష్యత్తు గురించి బంగారు కలల కబుర్లు చెప్పుకుంటూ గడిపారిద్దరూ. తమ్ముడివల్ల తన బ్రతుక్కి అర్థమూ పరమార్థమూ ఏర్పడ్డాయనిపించేది. తనని మనసారా ప్రేమించే మనిషొక డున్నాడు. అమాయకుడైన తమ్ముడి జీవితాన్ని తీర్చిదిద్దాలని కోరుకుంటూ విడుదలరోజు కెదురు చూసేవాడు.

తమ్ముడినీ తననూ విచిత్రంగా కలిపిన కాలచక్రమే మళ్ళీ విచిత్రంగా విడదీసిం దీనాడు. తమ్ముడు నిజంగా నేరస్థుడు కాదని–అధికారులు విడుదల చేసేశా రివాళ. తనను విడిచి వెళ్ళలేక వెళ్ళాడు తమ్ముడు. మళ్ళీ తామిద్దరూ కలుసుకోవాలంటే...కనీసం...రెండేళ్లు ...ఒక పగలు గడపడమే దుర్భరమై పోయింది. తమ్ముడు లేకుండా రెండేళ్లు! సాధ్యమేనా తనకి?

"పోయినోళ్ళందరూ మంచోళ్ళు. మనసు గట్టిచేసుకోరా రంగా. ఈ ప్రపంచంనుంచి వెళ్ళిపోయినవాళ్ళ గురించి విచారించకూడదు..." బీడీ పొగవదులుతూ అన్నాడు సూటపది.

"త...మ్ము...డు..." మెల్లగా గొణిగాడు రంగడు.

"నీ కంటె పెద్దోడినిరా. అనుభవం మీద చెబుతున్నాను ప్రపంచం మిథ్యరా. బ్రతుకు మాయ. ఏదీ శాశ్వతంకాదు. ప్రతీదీ భ్రమే. మమతలూ భ్రమతలేరా. అంతా మనం అనుకోవడంలోనే వుంది. అయినా జైలులో మనసులూ మమతలూ ఏమిట్రా? నాలుగురోజు లుండి పోయే భాగ్యానికి—వెళ్ళిపోయిన మనిషి కోసం అన్నం నీరూ మానుకుంటారా? ఆ మాటకొస్తే యిక్కడందరూ అన్నదమ్ములే కదురా!" నవ్వాడు సూటపది.

రంగడిలో ఏమార్పూ లేదు.

"ఓ శుభవార్త చెప్పడం మర్చిపోయానురా. ఉదయం వార్డెన్ గది కడుగుతూంటే పేపరు చదివాడతను. వారానికోసారో నెలకోసారో బయట నుంచి మన మనుషులని తెప్పించుకుని వాళ్ళ తేలిక చేసుకోవిస్తుందట ప్రభుత్వం. నాలాటి ముసిలితొక్కు మాటకేం కాని—నీలాటివాళ్ళు ఎవర్తినో తెప్పించుకుని మజా చెయ్యొచ్చు. ఇక ఖైదీల పని కులాసాగా వుంటుంది. గవర్నమెంటూ మంచిదిలాగే కనిపిస్తూందిరా."

నిర్లిప్తంగా నవ్వాడు రంగడు.

"అవతల నా కెవరూ లేరు. తమ్ముడు తప్ప...."

తనమాట నమ్మలేదేమో అని అను మానంగా రంగడి వంక చూసేడు నూటపది.

నూటపది చెప్పింది నిజమే.

వార్డెన్ కున్న విచిత్రమైన అల వాట్లలో ఒక్కడూ ఉన్నా పదిమందికి వినపడేలా పేపరు చదవడం ఒకటి. అందులోనూ వార్త ఖైదీలకి సంబం ధించినది.

"ఖైదీలుకూడా మనుషులే. అన్నం, నీరూ, గాలీవలె స్త్రీ పురుష సాంగత్యం కూడా మానవుడి ముఖ్యావసరం. ప్రకృతి సహజమైన అవసరంనుంచి చిరకాలం వంచింపబడితే – ఆ మనిషి మానసిక ప్రవృత్తి విపరీత పరిణామా లకు లోనై – విడుదలానంతరం సాంఘిక వ్యవస్థలో యిముడలేని ప్రమాదముం దని–మనస్తత్వ శాస్త్రజ్ఞులు చేసిన సూచ నలను దృష్టిలో పెట్టుకుని – ఖైదీలకు క్రొత్త అవకాశాలు కలిగించేందుకు ప్రభుత్వం యోచిస్తూంది."

పేపరులోని వార్తను పదిమందికీ వినిపించాడు నూటపది. కొందరది విని అవకాశంకోసం ఆత్రుతపడ్డారుకూడా!

"ఇవాళ రాత్రి మాట్లాడుకుందుకు నీకు మనిషిలేదుకదూ? ఈ వొక్క రాత్రీ ఎలాగో గడుపు. రేపటి కెవరో ఒకరు రాకపోరు. జైలులో కాళీ కిగలద మేమిటీరోజుల్లో?" గట్టిగా నవ్వాడు నూటపది.

దూరంగా విజిల్ వినిపించింది.

ఖైదీలందరూ తమ గూళ్ళు చేరు కుంటున్నారు.

చీకటి పడుతోంది.

రంగడు లేచి నడవసాగాడు. అతను సెల్‌లో అడుగు పెట్టిన మరుక్షణం కవాటాలు మూసుకున్నాయ్. క్రమ క్రమంగా తాళాలగుత్తి చప్పుడు దూర మైంది.

ఆ రాతిగోడల నడుమ–రంగడి మన సులో మళ్ళీ అంతులేని చీకటి. భయం కరమైన నిశ్శబ్దం. అన్నిటికీ మించి బాధించే ఏకాంతం!

గతం క్రూరంగా వెక్కిరిస్తోంటే గోడకు జేరబడిపోయాడు రంగడు. జైలుగోడలు విచిత్రమైనవి. తమను నమ్ముకున్న మనిషికి స్నేహాన్నీ ధైర్యాన్నీ యివ్వగలవు. తమను నిర్ల క్ష్యం చేసే మనిషిపట్ల పగ తీర్చుకో గలవు. ఆ గోడలనడుమ – ఎండవేళ కూడా చల్లగా వుంటుంది. పగటిపూటా చీకటిగా వుంటుంది. సాధారణంగా అక్కడ చల్లని చీకటి ఉంటుంది. గతంలో తమను నిర్లక్ష్యంచేసినందుకు రంగడిపట్ల మౌనంగా కసితీర్చుకో సాగాయి. రాతిగోడలే నోరు విప్పగలి గితే–ఎన్ని విచిత్ర చరిత్రలు బయట పడేవో! ఆరాత్రి – రంగడికి కాళరాత్రే అయింది.



అటువంటి రాత్రులు ఏడు గడిచాయ్.

రోగులను చూసేందుకు వచ్చే డాక్టరు ప్రశ్నలకూ; తోటి ఖైదీల పలకరింపులకూ_మౌనమే సమాధానమైంది.

*　*　*

పనికట్టుకుని రంగడి సెల్‌కువచ్చాడు నూటపది ఓ మధ్యాహ్నం.

రంగడి భుజంమీద లాలనగా చెయ్యి వేసి_"ఇలా అయితే లాభంలేదు రంగా! నిన్ను చూస్తూంటే గుండె తరుక్కుపోతూంది. అన్నం తినవు, నీరు తాగవు, ముఖం పీక్కుపోయి _ కళ్ళు లోపలికి పోయాయ్. ఇలా పస్తులుండి ఏం సాధిద్దామని?" అన్నాడు.

పెదవి కదపలేదు రంగడు. ఎక్కడో శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు.

నూటపది సామాన్యుడుకాడు. వాడుపు తెలిసిన మనిషి. ఖైదీల మనసులను అంచనా వేయడం అనుభవం నేర్పిన విద్య. అన్నిరకాల మనస్తత్వాలకీ మందు వేయగల తెలివి ఉన్నవాడు.

"పెదవి మెదిపి పలుకరా. నీ యెదురుగా నేనున్నాను. నీ బాధలో నన్నూ పాలు పంచుకోనీ. మనమూ మనమూ ఒక కుటుంబంలోనివాళ్ళం. మాటలలో సొద చెప్పుకుంటే మనసు తేలిక పడుతుంది. నాకంటె ఎవరున్నారు రంగా నీకిక్కడ?"

కనీసం అతని వైపయినా చూడలేదు రంగడు.

నూటపదికి కోపం రాలేదు. మరింత జాలి ముంచుకొచ్చిందతనిపై.

"నీ మనసు నాకు తెలుసురా. అందుకు ఉపాయం ఆలోచించే ఉంచాను..."

కొంచెం ఆగి అన్నాడు మాటపది - "నువ్వు తమ్ముడికోసం పడుతున్న బాధలో వెయ్యోవంతయినా నీ కోసం వాడు..."

కోపంతో రంగడి ముఖం జేవురించింది.

"మరి నిన్ను చూడ్డానికి ఒక్కసారీ రాలేదేం?" అడిగాడు మాటపది.

"అధికారులు రానివ్వొద్దూ?"

బిగ్గరగా నవ్వాడు మాటపది. "తల్లి పుట్టిల్లు మేనమామకి తెలీదూ? ఇది మన గూడురా. ఇక్కడుండేవాడికి దీని అనూపానూ తెలియకపోవు. నిన్ను చూడాలనే తహతహే వుంటే-యిక్కడి నుంచి వెళ్ళిన నీ తమ్ముడికి పద్ధతు లడ్డు పడతాయా? ఒరే రంగా, ఈ జైలొక ముసాఫిర్ ఖానారా. ఉన్నంతసేపే స్నేహాలూ మమతలూ. బయటపడితే... రంగురంగుల బ్రతుకులు. వాటిలోపడి... యీ గూడు మరచిపోతారు. అందరితో పాటే నీ తమ్ముడూ. ఇంకా వాడికోసం భ్రమపెట్టుకుంటావేం?"

"తమ్ముడిది దొరపుట్టుక. దొంగ బుద్ధులు వాడికి పడవు." కఠినంగా అన్నాడు రంగడు మాటపదివంక విశితంగా చూస్తూ.

ఆలోచనలోపడిపోయాడు మాటపది.

దేనిపట్ల అయినా మనిషి కాంక్ష విపరీతంగా పెరిగితే రెండే మార్గాలున్నా యతన్ని కాపాడటానికి. కోరిక తీర్చడం; లేదా విరక్తి కలిగించడం.

తమ్ముడిని చూడకుండా రంగ దిక ఆట్టేకాలం బ్రతకడని తేలిపోయాక రెండవపక్షం గురించి ఆలోచించ సాగేడు మాటపది.

కేవలం సీనియారిటీని బట్టేకాక-ఖైదీలకు పెద్దరికం వహించగలిగే నాయకుడి లక్షణాలు చాలా వున్నాయ్ మాటపదిలో. మిగిలినవారి బాగోగులు తనవిగా భావించుకుందు కలవాటు పడిపోయాడు మాటపది. ఆ జైలు తనగృహం. వచ్చిపోయే అతిథుల నాదరించవలసినవిధి తనది. ఆ భావం ఏనాటినుంచో స్థిరపడిపోయింది మాటపదిలో. ఎవరికే కష్టం వచ్చినా ఆదుకోవడం తనవిధిగా భావించుకోడం అలవాటైపోయింది. దానివలన అతనికి వొరిగేదేమీలేదు - తృప్తితప్ప. విడుదలచేసినా జైలువదిలి వెళ్ళనని ఖచ్చితంగా చెప్పేశాడు మాటపది ఏనాడో. జైలుని ఓకుటుంబం అనుకుంటే ఆ కుటుంబం మంచిచెడ్డలు చూసే గృహస్థు మాటపది.

"ఇంకా ఎన్నాళ్ళుండాలి నువ్వు?" అడిగాడు మాటపది.

"రెండేళ్లు." విరాళగా అన్నాడు రంగడు.

"జైలుగోడలు గెంతే ఓపికుంటే... ఈరాత్రే నువ్వు బయటపడగలవు..."

నమ్మలేనట్లు చూశాడు రంగడు. "అదంత సాధ్యమేమీకాదు -"

"ఈ యింట్లో ఉంటటమూ; యిక్కడి



నుంచి తప్పించుకోవడమూ నాకు తెలుసు." తూచి తూచి అన్నాడు నూటపది. "ఈరాత్రికి నీ ప్రయత్నాలలో నువ్వుండు, నాబాధేదో నేనుపడతాను."

"అంత సులభమైతే యిన్నాళ్ళగా ఎందుకున్నావిక్కడ?"

"మమకారంరా. కొన్ని నెలలు కలిసి ఉన్నందుకే తమ్ముడికోసం తపించి పోతున్నావే. మరి నేవిక్కడకువచ్చి పదేళ్ళపైనే అయింది. మనిషికి మమత లుండేది మనుషులతోనే కాదురా. ఈ జైలుతో నాకెంత అనుబంధమని? నా మనుషులూ,మమతలూ అన్నీయిక్కడే. పొమ్మన్నా వదిలిపోలేను.

ఈరాత్రి నిన్ను బయటకు పంపుతాను కానీ పదికాలాలపాటు చల్లగావుండు. మరెప్పుడూ యిక్కడికి రాబోకు."

వెళ్ళిపోయాడు నూటపది. మామూలుగానే కాలంగడిచింది. ఆరాత్రీ తెల్లవారింది. మరో రెండు రోజులుకూడా గడిచి పోయాయ్.

* * *

రంగడు తప్పించుకు పోవడంతో జైలు వాతావరణం మామూలుగా కంటె కొంచం భిన్నంగావుంది. డ్యూటీ పోలీస్ అప్రమత్తంగా డ్యూటీ నిర్వహిస్తున్నారు. వంటింటి కుందేలెక్కడికి పోతుంది తిరిగిరాక – అనుకుంటూ రంగడు పట్టుబడి వచ్చే క్షణంకోసం ఎదురుచూస్తున్నారు జైలు అధికారులు. మరెవరూ తప్పించుకు పోకుండా కట్టుదిట్టాలు చేస్తున్నారు.

వరండాచుట్టూ నలుగురు పోలీసులు

తుపాకీలతో నిలుచున్నారు. వరండాలో నిలబడీ కూర్చునీ అల్యూమినియం బొచ్చెలలో అన్నాలు తింటున్నారు ఖైదీలు రంగడి ఉదంతమే చెప్పు కుంటూ.

ఇంతలో ... నూటపది భుజంమీద పరిచితమైన చెయ్యిపడింది. వెనుదిరిగి చూసేడు.

తాగుతున్న మంచినీళ్ళగ్లాసు చేయి జారి రాతిగచ్చుమీదపడి దొర్లుతూ వింత శబ్దం చేసింది.

బాధగా జాలిగాచూసేడు నూటపది మళ్ళీ.

ఇద్దరు పోలీసులమధ్య తల వంచుకు నిలబడ్డాడు కొత్త ఖైదీ!

"అలవాటుపడ్డ ప్రాణం. కటకటాలు వదిలివెడితే తోచదు_" వికటంగా నవ్వుతున్నారు తీసుకొచ్చిన పోలీసులు.

"అసలు ... ఏం జరిగింది?" నీరసంగా జాలిగా అడిగాడు నూటపది.

"నిజంగానే యిక్కడి జీవితానికి పూర్తిగా అలవాటు పడిపోయానేమో! బయటకు వెళ్ళేసరికి_నీటినుంచి విసిరి వేయబడ్డ చేపలా ఉక్కిరిబిక్కిరై పోయాను. ఇక్కడి జీవితం నా ముఖం మీద స్థిరమైన ముద్రలు వేసిందేమో ప్రతివాళ్ళూ నా ముఖాన్ని పట్టిపట్టి చూసేవారే!

అక్కడ నాకెవరూ మిగలలేదు. ఒంటరిగా అంత స్వేచ్ఛ_భరించశక్యం కాలేదు. విశాల ప్రపంచం అంటారు కానీ అక్కడున్నంత సంకుచితం ఎక్కడా ఉండదు. ఎక్కడికెళ్ళినా విషపుచూపులు వళ్లు జలదరింపజేసేవి. ఓ వీధికుక్క మరో వీధిలోకి వెడితే అక్కడి కుక్కలన్నీ తరిమితరిమి వేటాడేటట్లు జైలు నుంచి బయటపడ్డ నన్నా మనుషులందరూ మాటలతో, చూపులతో, చేతలతో వేటాడి వేధించారు. సర్కస్‌నుంచి తప్పిపోయిన పులిని వేటాడినట్లే వేటాడారు నన్ను ఎక్కడా నిలవనీయకుండా. అన్నీ చేదు అనుభవాలే ఎదురయ్యాయి. ఆ విశాల ప్రపంచంలో ఒంటరి జీవితం అసాధ్యమనిపించేసింది. అక్కడ బతకలేనని పూర్తిగా అర్థమైపోయింది.

నా మనుషులూ మమతలూ అన్నీ యిక్కడే వున్నాయి. మళ్ళీ రావద్దని నువ్వు చెప్పిన మాటలు మరిచిపోలేదు. కాని...అక్కడుండలేకపోయాను.

ఓ గుంపు కనిపించగా అక్కడికి నడిచాను. పక్కగా నిలుచున్నా డొకడు జేబునిండా నోట్ల కట్టలతో! దగ్గరలోనే ఎర్రటోపీ తచ్చాడుతూంది. ఆప్యాయంగా పలకరించా లనిపించింది. కాని ఏం సంబంధముంది నాకూ అతనికీ?

హఠాత్తుగా ఓ ఆలోచన వచ్చింది. నాకు దొంగతనం చేతకాదు నిజానికి. పట్టుబడిపోవడం తప్పదని తెలుసు. అదే నాక్కావలసిందీ.

వెనుకగా వెళ్ళి నోట్ల జేబు మీద

చెయ్యి వేశాను. మరుక్షణం దొంగ దొంగ అంటూ కేకలు. ఎర్రటోపీ నన్ను పట్టుకుంది. లోలోపల ఆనందించాను.

ఆ ప్రపంచంలో అన్ని పనులూ ఆలస్యమే. ఏవీ టైముప్రకారం జరగవు. ఇక్కడ మనమంతా రూలు ప్రకారం అన్నీ చేస్తాము. అక్కడేమో అందరూ రూలు తప్పించుకుందుకే చూస్తారు. పనులలో చురుకుదనమే ఉండదు. ఇక్కడికెంత త్వరగా వచ్చేస్తానా అని ఆత్రుతతో నేను ఎదురు చూస్తుంటే–ఆలస్యం చేసిచేసి చివరకివాళ పంపించారు జైలుకి.

రెండేళ్ళు శిక్ష! బలే బాగుందనుకున్నాను.

అన్నయ్యకికూడా యిక రెండేళ్ళే వుంది శిక్ష.

నేనూ అన్నయ్యా ఒక్కసారే విడుదలౌతాం. అన్నయ్య తోడుంటే ఆ ప్రపంచంలో బ్రతకగలనేమో!"

ఆగి—కళ్ళతో నలుమూలలా వెదుకుతున్నాడతను. ఎక్కడా కనిపించక పోవడంతో ఆత్రుతగా నూటపది ముఖంలోకి చూస్తూ "అన్నయ్యేడీ? అన్నానికి రాలేదా?" అంటూ అడిగాడు.

నూటపదికి నోట మాటలేదు.

క్షమించరాని నేరం చేసినట్లు తలదించుకుని నిలబడిపోయాడు.

"అన్నయ్యకోసమే నే నిక్కడికి మళ్ళీ వచ్చానని నీకు తెలుసు. నీ కిక్కడ చాలా పలుకుబడి వుంది. నీ మాట ఎవరూ కాదనరు. మళ్ళీ నన్ను అన్నయ్య సెల్‌లో వేయిస్తావు కదూ?" ప్రార్థిస్తున్నాడు తమ్ముడు.

నూటపది కన్నులు నీటితో నిండిపోయాయ్.

"అన్నదమ్ము లిద్దరూ ఆ సెల్ కంట్రాక్టు తీసుకున్నట్లుంది. ఒకళ్ళు వెడితే మరొకళ్ళు. మొత్తానికి పైకి పోనివ్వరు..." వికటంగా నవ్వుతూ 'తమ్ముడి' చేయిపట్టుకుని రంగడు వదిలేసిన సెల్ వంక నడిపించసాగాడు పోలీసు.

"తమ్ముడొచ్చాడు మళ్ళీ..."

"పాతఖైదీ కొత్తగా వచ్చాడు..."

సెంట్రీ సెల్ తాళం తీస్తుంటే తెల్లబోయి చూసేడు తమ్ముడు.

"అ..న్న...య్యా..."

"మొన్ననే తప్పించుకుపోయాడు" సెల్‌లోకి నెట్టి తలుపుమూశాడు సెంట్రీ.

అక్కడ ... గుండెలనుకోసే చల్లదనం.

అక్కడ....మనసుని చిత్రవధచేసే ఏకాంతం

అక్కడ....స్మృతులను రేపి హృదయాన్ని కోతకోసే వాతావరణం.

అక్కడ...పట్టపగలు కూడా పగలాటి చీకటి.

వాటన్నిటిమధ్యా–రాతిగోడల నడుమ తమ్ముడు!